# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 11 ఫిబ్రవరి , 2026 | పేజీలు :06


## బరిలో 389 మంది అభ్యర్థులు



వివరాలు మెయిన్‌లో...

## ఓటు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరి

### ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్:**ఈ నెల 11 తేదీన జరగనున్న జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి హుజురాబాద్ జమ్మికుంట మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు. అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు : ఓటర్ గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు.,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్,కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ కుల ధృవీకరణ పత్రాలు, భారతీయ పాస్‌పోర్టు, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం,రేషన్ కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్,స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు, ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు, ఓటర్ స్లిప్ తో పాటు గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

ఉద్యోగులకు ఎన్నికల సెలవు

మున్సిపాలిటీ, కార్పొరేషన్ల ఎన్నికల పోలింగ్ సందర్భంగా, ఆయా ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగిన తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులందరికీ స్పెషల్ క్యాజువల్ లీవ్ (ప్రత్యేక సాధారణ సెలవు) మంజూరు చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎన్నికలు సజావుగా జరిగేలా నిబద్ధతతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం / లక్షెట్టిపేట :**ఎన్నికలు సజావుగా జరిగేలా ఎన్నికల సిబ్బంది పూర్తి నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని పాత ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంపు, వికలాంగుల కోసం వీల్ చైర్లు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కె. విజయ్ కుమార్, ఎన్నికల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో విద్యార్థినుల అద్భుత ప్రదర్శన

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 8న వేములవాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్థాయి కరాటే 2026 పోటీలలో పెద్దపల్లి జిల్లా విద్యార్థి,విద్యార్థినులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. కరాటే పోటీలలో జూలపల్లి మండలం పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు.రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సంకెండ్ల లక్ష్మణ్ ను అభినందించారు. కరాటే కట్టాస్ విభాగంలో గోల్డ్ మెడల్ విజేత సహస్ర,సిల్వర్ మెడల్ విజేతలు sd.అహ్మద్, హర్షవర్ధన్ సాహితి, శివ వర్ధిని లు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలకు 800 పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. మంగళవారం సిరిసిల్ల,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు , సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్ధేశం చేశారు.ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రూట్ మొబైల్స్: 17 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), రిసర్వ్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు.ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 బి.ఎన్.ఎస (144 సెక్షన్) అమలులో ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచాలరి,ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## అధికారంతో ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టలేదు



బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా తమ రెండేళ్ల పాలనలో అధికారం అడ్డంపెట్టుకుని ధర్మపురిలో ఏ ఒక్కరినీ ఇబ్బందులు పెట్టలేదని,గత ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని,కక్ష సాధింపు రాజకీయాలు తమ పార్టీ నైజం కాదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు

వివరాలు మెయిన్‌లో...

## మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/మల్లాపూర్ : మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో మహిళ సమాఖ్య భవనానికి గ్రామ సర్పంచ్ గొంద రాజేందర్, పిసిసి నాయకుడు జువ్వాడి కృష్ణా రావుతో కలిసి మంగళవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతినీ దృష్టిలో ఉంచుకొని నిధులను మంజూరు చేసి భవనాలను నిర్మించడం అభినందనీయమని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొండ రాజేందర్, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, బీసీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు గంగోని మల్లేష్, నాయకులు రాజేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు చర్ల సతీష్, బాస మహేందర్ బోడ మల్లేష్ బోడలింగన్న మహిళా సంఘాల సభ్యురాలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సర్పంచ్

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని స్థానిక సర్పంచ్ సూదాటి రవీందర్ రావు ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం సందర్శించి, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను డాక్టర్ అమరేందర్ రావుని అడిగి తెలుసుకున్నా రు.ఆసుపత్రి గదులు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.గర్భిణీలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా, మెరుగైన వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా, ప్రేమపూర్వకంగా వ్యవహరించాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సర్పంచ్ పేర్కొన్నారు.కాగా ఆస్పత్రి సందర్శనకు వచ్చిన సర్పంచ్ రవీందర్ రావు ని డాక్టర్ అమరేందర్ రావు 108 సిబ్బందికి రాత్రి విశ్రాంతి తీసుకునేందుకు ఒక గదిని ఏర్పాటు చేయాలని అలాగే ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలనుపరిష్కరించాలనిసర్పంచ్‌నికోరారు.

## నేడు శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణం,పెద్ద పట్నాల మహోత్సవాలు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని శ్రీ శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నేడు బుధవారం శ్రీ శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఉదయం కళ్యాణం, పెద్ద పట్నాల మహోత్సవ కార్యక్రమాలు ఆలయ కమిటీ చైర్మన్ సిరికొండ వేణుగోపాల్ రావు,గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి తోపాటు యాదవ కుల సంఘ పెద్దలు, గ్రామ అభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. కాగా మంగళవారం సాయంత్రం వేళలో పుట్ట బంగారం,సుంకు బియ్యం కార్యక్రమాలు నిర్వహించారు.

# బల్దియా ఎన్నికలకు భారీ బందోబస్తు..!

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బుధవారం జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు, మంచిర్యాల జోన్ పరిధిలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి, చెన్నూర్, లక్సెట్‌పేట మున్సిపాలిటీలు ఉన్నాయన్నారు. మొత్తం రామగుండం కమిషనరేట్ పరిధిలో మొత్తం పోలింగ్ కేంద్రాలు 851, సాధారణ పోలింగ్ కేంద్రాలు 513, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 338 ఉన్నాయన్నారు. ఎన్నికలకు ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాల అనంతరం ఎక్కడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన బందొబస్తు ఏర్పాటు చేశామన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలో 5 ప్రాంతాల్లో, మంచిర్యాల జోన్ పరిధిలో 4 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద 24 గంటలపాటు నిఘా, వాహనాల తనిఖీలు కొనసాగుతుందన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా పటిష్టమైన చర్యలు చేపట్టి పలు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇద్దరు డీసీపీలు, ఒక అడిషనల్ డీసీపీ, ఏదు గురు ఏసీపీలు, 28 మంది సీఐలు, 86 మంది ఎస్ఐలు, 596 మంది ఎఎస్ఐ, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, 195 మంది హోంగార్డులు, 122 మంది ఆర్మ్‌డ్ సిబ్బంది, 95 క్యూఆర్‌టి టీమ్స్, 69 రూట్ మొబైల్ పార్టీలతోపాటు ఇతర సిబ్బంది సుమారు 298 మందితో కలిపి మొత్తం 1,500 మంది పోలీసులు ఎన్నికల భద్రతా విధులను చేపట్టనున్నట్లు సీపీ తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని రక్షణ, భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు సీపీ తెలిపారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 11వ తేదీన బుధవారం సిరిసిల్ల, వేములవాడలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిసిల్ల గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి తీసుకున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28వార్డులు ఉన్నాయని, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో39,942మంది పురుషులు, 42,011మంది మహిళా ఓటర్లు, 06ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారని వెల్లడించారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580మంది పురుషులు, 21,279మంది మహిళా ఓటర్లు, 18ఇతర ఓటర్లు, మొత్తం ఓటర్లు40,877 మంది ఉన్నారని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిజర్వ్ స్టాఫ్ తో కలిపి రిటర్నింగ్ అధికారులు 15,వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం27మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో15, వేములవాడ మున్సిపల్ పరిధిలో12కలిపి మొత్తం 27 మందిని నియమించామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70మందిని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మంది, రెండు మున్సిపాలిటీల్లో ఓపీఓలు మొత్తం 630మందిని నియామకం చేశామని వెల్లడించారు.

# సర్పంచ్ ఎన్నికల్లో ఓడినా సరే... హామీలను నెరవేరుస్తున్నాడు

ప్రజాపక్షం/శంకరపట్నం:ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయిన ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గెలుపు ఓటములతో సంబంధం లేకుండా నెరవేరుస్తున్నాడు ఓ సర్పంచ్ అభ్యర్థి మండల పరిధిలోని మెలంగూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా గాజుల మహేష్ పోటీచేసి కొద్ది ఓట్ల తేడాతో ఓటమి చెందారు.ఎన్నికల ప్రచారంలో సర్పంచ్‌గా తాను గెలిస్తే దళిత సామాజిక వర్గంలో ఆడపిల్ల పుడితే రూ.5000 వేలు,ఎవరైనా మరణిస్తే 10000 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ మేరకు గెలుపు ఓటములతో పని లేకుండా ఇటీవల దాసారపు.తిరుపతి అనే వ్యక్తికి ఆడ పిల్ల జన్మించడంతో పాప పేరుమీద 5000 వేలు డిపాజిట్ చేసి పార్టీ కార్యకర్తలతో కలసి ధృవపత్రాన్ని మంగళవారం తల్లికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండు రాజేష్,గ్రా శాఖ అధ్యక్షుడు సంతోష్,ఉపాధ్యక్షుడు కల్లూరి సంతోష్,శ్రీరాములు శ్రీనివాస్,సాంబయ్య,వెంకటపతి, రాయిని రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# భారత్, అమెరికా వ్యవసాయ, వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిద్దాం

### ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న వ్యవసాయ, వాణిజ్య ఒప్పందం దేశ రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించేలా ఉందని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్)రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య ఓ ప్రకటనలో తెలిపారు. అమెరికాలో పండించిన పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, పప్పుధాన్యాలు,పాలు తదితర ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని పూర్తిగా సున్నాకు తగ్గించడం ద్వారా భారత రైతులను మార్కెట్ నుంచి తప్పించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. అమెరికా ప్రభుత్వం అక్కడి రైతులకు భారీ సబ్సిడీలు ఇస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తుంటే, మన దేశంలో మాత్రం రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, మోదీ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయడం లేదని ఆరోపించారు. దేశంలో దాదాపు 20 కోట్ల రైతు కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయని, రోజుకు సగటున 31 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితుల్లో ఈ ఒప్పందం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు వ్యవసాయ చట్టాల రద్దు సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని, కొత్త విబిజీఆర్‌ఏంజీ బిల్లు ఎత్తి వేసి పాత చట్టం ప్రకారం ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని దానికి బడ్జెట్ పూర్తిగా కేంద్రమే భరించాలని, విత్తన బిల్లు, 2025 విద్యుత్ సవరణ బిల్లు, నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు,ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, యువజన, మహిళా అన్ని వర్గాల శ్రామిక ప్రజలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్,జిల్లా కమిటీ సభ్యులు కె. రాజు, కె.అంజయ్య, బి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నాణ్యమైన భోజనం



ప్రజాపక్షం / మందమర్రి :ఉద్యోగుల ఆరోగ్యం, భద్రత అత్యంత కీలకమని, ప్రతిరోజూ వారికి నాణ్యమైన భోజనం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధికారులను ఆదేశించారు. మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల సౌకర్యార్థం కెకె ఓసిపి క్యాంటీన్‌లో భోజన సేవలను ప్రారంభించిన సందర్భంగా ఆయన క్యాంటీన్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిఎం కార్మికులతో కలిసి భోజనం చేస్తూ ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను సమీక్షించారు. క్యాంటీన్ నిర్వహణలో శుభ్రత, పారిశుధ్యంపై ఎలాంటి రాజీ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగులకు అనుకూల వాతావరణం కల్పించడమే యాజమాన్య లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, మేనేజర్ కె. రామరాజు, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ కుమారస్వామి పాల్గొన్నారు.

## చదువుతోనే ఉన్నత శిఖరాలకు

ప్రజాపక్షం / సిర్పూర్ టి :చదువుతోనే ఉన్నత శిఖరాలు సాధ్యమవుతాయని సిర్పూర్ టి మండల విద్యాధికారి సదాశివుడు అన్నారు. మంగళవారం సిర్పూర్ టి జిల్లా పరిషత్ పాఠశాలలో అబిద్ అలీ ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉచితంగా సియాసత్ క్వశ్చన్ బ్యాంకులు, ఎగ్జామ్ ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. విద్యాభివృద్ధికి ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సియాసత్ స్టాఫ్ రిపోర్టర్ అబ్దుల్ జమీల్, రిపోర్టర్లు సఫీల్, నజీర్, రాజశేఖర్, మాజీ వార్డు సభ్యులు ఇఫ్తాత్ హుసేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

ప్రజాపక్షం / కౌటాల :వన్యప్రాణులను, వాటి ఆవాసాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కౌటాల ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. కౌటాల అటవీ ప్రాంతంలో గాయపడిన గుడ్లగూబను గుర్తించిన స్థానికుడు పందిర్ల శ్రీనివాస్ అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో సెక్షన్ ఆఫీసర్ తులసీదాస్, బీట్ ఆఫీసర్ శ్రీదేవి ఆ పక్షిని వెటర్నరీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ కాగజ్ నగర్ డివిజన్ అటవీ ప్రాంతంలో ఏడు రకాల గుడ్లగూబ జాతులు ఉన్నాయని తెలిపారు. ఈ అరుదైన పక్షిని తెలుగులో చంద్రముఖ గుడ్లగూబ అని, ఇంగ్లీష్ లో బార్న్ ఓల్ అని పిలుస్తారని ఆయన వివరించారు. సమయానుకూలంగా స్పందించి పక్షిని కాపాడిన శ్రీనివాస్ ను ఈ సందర్భంగా అధికారులు అభినందించారు. అటవీ సంపదతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎఫ్‌బిఒరవీనా,వాచర్లు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నా రు.

## కన్నుల పండువగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం

ప్రజాపక్షం / దండేపల్లి :దండేపల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో కన్నులపండువగా జరిగాయి. మంగళవారం గ్రామస్తుల ఇలవేల్పు ఎల్లమ్మ తల్లి వార్షిక పట్నాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శివసత్తులు, పౌరోహితుల ఆధ్వర్యంలో రంగురంగుల ముగ్గులతో పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆడపడుచులు కొత్త కుండలను పసుపు, కుంకుమలతో అలంకరించి, వేప మండలతో బోనాలను నెత్తిన పెట్టుకుని మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. గీత కార్మికులు ఒకే తాటి చెట్టు కల్లును అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గౌడ సంఘం సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆవులు, గేదెలకు చూడి పరీక్షల క్యాంపు

ప్రజాపక్షం/కొత్తపల్లి:పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల్ కమాన్‌పూర్ గ్రామంలో ఆవులు, గేదెలకు చూడి పరీక్షల తో పాటు జనరల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమానికి కమాన్‌పూర్ సర్పంచ్ నును గొండ మానస ప్రవీణ్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ లింగారెడ్డి, మండల పశువైద్యాధికారి రామకృష్ణ, జెవిఓ అభిషేక్ రెడ్డి, వీఎల్‌వో శ్రీనివాస్‌రెడ్డి, పరశురాం, గోపాలమిత్ర ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ లింగారెడ్డి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా నిర్వహిస్తున్న ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయంతో పాటుగా పాల ఉత్పత్తి రైతులకు లాభసాటిగా ఉంటుందని పేర్కొన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన, శిక్షణ



ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లిలోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ బంకులో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులకు బిపి, మధుమేహం, ఈసీజీ వంటి ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పలువురికి రోగ నిర్ధారణ చేసి పలు సూచనలు చేశారు. గుండెపోటుకు గురైన సమయంలో అత్యవసర వైద్య చికిత్స సీపీఆర్ ఏలా చేయాలో అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా ఒక మనిషి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. మెడికవర్ ఆస్పత్రి కేంద్ర ప్రతినిధి గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో బీపీసీఎల్ డీలర్ తిరుపతిరావు, సేల్స్ ఆఫీసర్లు బి.నాగరాజు, ప్రశాంత్‌గౌడ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, రమేష్‌లు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాపక్షం/అంతర్గాం : దేశవ్యాప్తంగా ఈ నెల 12న తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. మండలంలోని గ్రామ పంచాయతీ, బిల్డింగ్ వర్కర్లు, హమాలీలు, మిషన్ భగీరథ కార్మికులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, అసంఘటిత రంగ కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి తెలిపారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్, 2025 విద్యుత్తు చట్టం రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టం యధావిధిగా అమలు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ నిలిపివేయాలని, కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలనే డిమాండ్లతో అఖిల భారత కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్లు సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతుల పోచం, తమ్మనవేణి శంకర్, మార్త పోచం, ము రళి పాల్గొన్నారు.

# సమ్మెకు దూరంగా ఉండండి : జి.ఎం.



ప్రజాపక్షం/రామగిరి : ఈ నెల 12 న కొన్ని కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజరు సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు కోరారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ నెల 12 న సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల అధిపతులతో మంగళ వారం జిఎం కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి ఉద్యోగులకు సంబంధించినవి కావని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కావని అన్నారు. దీనిపై సంబంధిత ఉద్యోగులకు అవగాహన కల్పించి సమ్మెకు దూరంగా ఉండాలని తెలియజేయాలన్నారు. సింగరేణి సంస్థ పరిధిలో సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకొనే అవకాశం ఉన్నందున సమ్మెకు దూరంగా ఉండాలని ఉద్యోగులను కోరారు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని, సమ్మెలో పాల్గొనడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లడమే కాకుండా, ఉద్యోగులు కూడా వేతనాలు కోల్పోయి నష్టపోతారని అన్నారు. కావున ఉద్యోగులు సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వి.వి. సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజియం యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు కాశీవిశ్వేశ్వర రావు, మురళీ కృష్ణ, సుదర్శనం, రాజా రెడ్డి, బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, ఉదయ్ భాస్కర్, సి.జె.సురేఖ, కళ్యాణ చక్రవర్తి, షబ్బీరుద్దీన్, పాపయ్య, రాజేశ్వరి, వివిధ గనుల అధికారులు, సంక్షేమాధికారులు, పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాపక్షం/గోదావరిఖని: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని ఓటర్లు బుధవారం జరిగే ఎన్నికల్లో స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ కోరారు. మంగళవారం గోదావరిఖని శారదానగర్‌లోని ఓ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒకటో డివిజన్ ఏకగ్రీవం కావడంతో, మిగిలిన 59 డివిజన్లలోని 272 పోలింగ్ కేంద్రాల్లో బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. సుమారు 750 మంది ఓటర్లకు ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల్లో పనిచేసేందుకు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు కలిపి సుమారు 1,500 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కల్పించామన్నారు. నడవలేని వారి కోసం చక్రాల కుర్చీలు, సహాయం చేసేందుకు వాలంటీర్లను అందుబాటులో ఉంచామన్నారు. హెల్ప్‌డెస్క్, మెడికల్ క్యాంప్ కూడ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్‌లో మొత్తం 1,79,624 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని, ఇందులో పురుషులు 89,743 మంది, స్త్రీలు 89,851 మంది, ఇతరులు 30 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రతిఒక్కరూ అధికారులకు సహకరించాలని అరుణశ్రీ కోరారు.

# ఖాతాదారులు కెవైసి అప్‌డేట్ చేసుకోవాలి



ప్రజాపక్షం /జన్నారం :జన్నారం మండలం రోటిగూడ గ్రామంలో బ్యాంకు ఖాతాదారుల భద్రత, కెవైసి, ఆర్థిక మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం ప్రతి ఖాతాదారుడు తన వ్యక్తిగత వివరాలను సకాలంలో నవీకరించుకోవడం తప్పనిసరి అని భారతీయ రిజర్వ్ బ్యాంకు కౌన్సిలర్లు రవీందర్, మోహన్ తెలిపారు. కెవైసి పూర్తిస్థాయిలో ఉంటే బ్యాంకు ఖాతా సురక్షితంగా ఉండటంతో పాటు పెన్షన్, సబ్సిడీలు, ప్రభుత్వ పథకాల నిధులు సకాలంలో అందుతాయని వివరించారు. కెవైసి ప్రక్రియ పూర్తి కాకపోతే బ్యాంకు సేవలు నిలిచిపోయే అవకాశం ఉందని కౌన్సిలర్లు హెచ్చరించారు. ఇతరుల అక్రమ లావాదేవీల కోసం తమ బ్యాంకు ఖాతాను ఉపయోగించనివ్వడం చట్టపరమైన సమస్యలకు దారి తీస్తుందని తెలిపారు. ఏటిఎం కార్డు, పాస్ బుక్, రహస్య సంఖ్యలను ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. కేవైసీ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలను నమ్మకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎఐ మోహన్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# సమ్మె విరమించి ఉత్పత్తికి సహకరించాలి

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ



ప్రజాపక్షం / మందమర్రి :కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న తలపెట్టిన ఒకరోజు సమ్మెకు సంబంధించి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ యూనియన్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జీఎం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వివిధ డిమాండ్లతో దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొనాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. సమ్మె డిమాండ్లలోని అంశాలు సింగరేణి కార్మికులకు ప్రత్యక్షంగా సంబంధించినవి కావని, అలాగే యాజమాన్యం పరిధిలో పరిష్కరించగల అంశాలు కూడా కావని స్పష్టం చేశారు. సంస్థకు సంబంధించిన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున కార్మికులు సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సమ్మె వల్ల బొగ్గు ఉత్పత్తి, సంస్థ పనితీరు దెబ్బతిని చివరకు కార్మికులకే నష్టంగా మారుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో యూనియన్ నాయకులు సమ్మెలో పాల్గొనకుండా బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎస్ఓ టు జీఎం జీఎల్ ప్రసాద్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డిజిఎం అశోక్, ఐఎన్‌టియుసి బ్రాంచ్ సెక్రటరీ దేవి భూమయ్య, సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్, ఐఎఫ్టియు ప్రెసిడెంట్ జాఫర్, హెచ్ఎంఎస్ నాయకులు సుదర్శన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్ పాల్గొన్నారు.

## బాల్యం నుంచి విద్యార్థుల్లో క్రమశిక్షణ

ప్రజాపక్షం/పాలకుర్తి : తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుంచి క్రమశిక్షణ, సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలని, వాటిని అనుసరించినప్పుడే సమాజం పట్ల బాధ్యతగా ఏలా మెలగాలో అర్థం చేసుకొని తమ లక్ష్యాన్ని సునాయసంగా సాధిస్తారని యూనివర్సల్ పాఠశాల కరస్పాండెంటు మహ్మద్ ఇస్మాయిల్ అన్నారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటిజెఈఈ, నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 10వ తరగతి విద్యార్థులు తమ తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి సేవలు అందించారు. శాలువాతో తల్లిదండ్రులను సత్కరించి వారి ఆశయాలను నెరవెరుస్తామని తెలిపారు. తల్లిదండ్రుల చేతులమీదుగా జ్ఞాపికలు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉపన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బియ్యం వితరణ

ప్రజాపక్షం/ముస్తాబాద్ : బహ్రెయిన్ దేశంలో ఉపాధి నిమిత్తం పని చేస్తు పోతుగల్ గ్రామానికి చెందిన పిట్ల దేవరాజు గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. వార్డు మెంబర్ ఆదిశేఖర్ మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్, తోట ధర్మేందర్ ఎన్ ఆర్ ఐ సెల్ జిల్లా అధ్యక్షులు గిసా అనిత శ్రీనివాస్,కీసర లాస్య నవీన్, చెప్పురి శ్రీనివాస్, బాలయ్య,రాజయ్య బుస కుమార్, నాంపల్లి రాజయ్య పాల్గొన్నారు.

## బ్యాంకు లావాదేవీలపై అవగాహన కార్యక్రమం

ప్రజాపక్షం / చందుర్తి : ఆర్‌బిఐ ఫైనాన్షియల్ లిటరసీ వీక్ 2026 లో భాగంగా మండలం లోని మల్యాల గ్రామం లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం సురేష్ ఆధ్వర్యం లో మంగళవారం గ్రామ ప్రజలకు సురక్షిత బ్యాంకు లావాదేవీలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కేవైసీ అప్‌డేషన్ , మ్యూల్ అకౌంట్ల నివారణ ,సైబర్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మల్యాల బ్రాంచ్ మేనేజర్ తిరుపతి,ఎంపిడిఓ రాధ ,గ్రామ సర్పంచ్ మందాల శారద, ఉప సర్పంచ్ నరేష్ , వార్డు సభ్యులు . పంచాయతి కార్యదర్శి నరేందర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/చందుర్తి :మండలంలోని ఆశిరెడ్డి పల్లి గ్రామం లో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కొలిపాక బాపురెడ్డి,ఉపాధ్యక్షులుగా నారెడ్ల గంగారెడ్డి, కోశాధికారిగా మాదిరెడ్డి రవీందర్ రెడ్డి , రైటర్ గా మాదిరెడ్డి సాగర్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నా రు.

## మత్స్యగిరీంద్ర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాపక్షం/శంకరపట్నం:మండల పరిధిలోని కొత్తగట్టు గ్రామంలోని మత్స్యగిరీంద్ర స్వామి ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి,ఈఓ సుధాకర్ ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు.ఈ లెక్కింపు చేపట్టగా హుండీల ద్వారా 4,48,065,టికెట్ల ద్వారా రూ.2,34,612,వేలం పాటల ద్వారా రూ.6,16,000,మిశ్రమ వెండి 90గ్రా,మిశ్రమ బంగారం 4గ్రా,కానుకల రూపంలో వచ్చినట్లు తెలిపారు.స్వామి వారి హుండీ లెక్కింపులో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఏకగ్రీవం; ధృవీకరణ అందజేత

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మడిపెల్లి విజయ మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేవలం మడిపెల్లి విజయ మాత్రమే పోటీలో ఉండటంతో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం సాయంత్రం ఎన్నికల అధికారి ప్రకాష్ ఒకటో డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాన్ని మడిపెల్లి విజయ మల్లేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, ఒకటో డివిజన్ ప్రజలు విజయ మల్లేష్ లను అభినందించారు.

# తీర్థయాత్రికుల కోసం ప్రత్యేక రైళ్ళు

ఐఆర్‌సిటిసి అసిస్టెంట్ మేనేజర్
వెంకటేష్..



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** తీర్థయాత్రలు వెళ్ళే వారి కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్ళను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఐఆర్‌సిటిసి టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేశ్ తెలిపారు. జిల్లాలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.కృష్ణమూర్తి రైల్వేశాఖ అధికారులతో కలిసి రైల్ టూర్ ఫ్యాకేజేస్ సంబంధిత కరపత్రాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మార్చి 21, ఏప్రిల్ 14 తేదీలలో రెండు ప్రత్యేక ప్యాకేజీలను భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్యాకేజీలో మార్చి 21వ తేదీన ప్రారంభమై 28 వ తేదీ వరకు దివ్య దక్షిత యాత్ర జ్యోతిర్లింగంతో (తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు) ఉంటుందని ఒక్కొక్కరికి సాధారణ టిక్కెట్ ధర 14,700 రూపాయలు, త్రి ఎసి ధర 22,300 రూపాయలు, టూటైర్ ఎసి ధర 28,700 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రెండవ ప్యాకేజీలో ఏప్రిల్ 14వ తేదీన ప్రారంభమైన 24వ తేదీ వరకు సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర ఉజ్జయిని, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్ ద్వారక నాగేశ్వర్, సోమనాథ్ , పూణే, నాసిక్, ఔరంగాబాద్ ఉంటుందని ఒక్కొక్కరికి సాధారణ టిక్కెట్ ధర 17,600 రూపాయలు, త్రి టైర్ ఏసి 26,700 రూపాయలు, టూ టైర్ ఏసి 34,600 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్ఖేడ్‌హజూర్ సాహిబ్ నాందేడ్, పూర్ణ మీదుగా కొనసాగుతుందని తెలిపారు.

## భూబాధితులకు పరిహారం చెక్కు అందజేత



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** జిల్లాలోని క్యాతనపల్లి మీదుగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన బాధితులకు పరిహారం అందించినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్యతో చెక్కు అందజేశారు. ఈ స ందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్యాతనపెల్లి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన 19 మందికి చెందిన కోటి 32 లక్షల 70 వేల 382 రూపాయల చెక్కును వెంటస్వామి, రజితలకు అందించినట్లు తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరగైన వైద్య సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల మాతా శిశు ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యాధికారులతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణిలు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్య ఇవ్వాలని, గర్భిణిలు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహణ కల్పించడంతో పాటు పోషక ఆహారం, మందులు అందించాలని తెలిపారు.గర్భిణులు , బాలింతలు, శిశులులకు సమయానుసారంగా అందించవలసిన టీకాలను తప్పకుండా అందించాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని, అవసరం మేర సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది, సబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరించడమే లక్ష్యం

సర్పంచ్ జంగిలి రాజవ్వ
మల్లయ్య యాదవ్..

**ప్రజాపక్షం/మామడ :** గ్రామ అభివృద్ధికి అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా పాటుపడాలని ఆరేపల్లి గ్రామ సర్పంచ్ జంగిలి రాజవ్వ మల్లయ్య యాదవ్ కోరారు.గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైనా అధ్యక్షతనలో గ్రామ సభ నిర్వహించారు.గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించే దిశగా తీర్మానాలు చేశారు.నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాన్ని పరిశీలించారు.గ్రామంలో ఎక్కడైనా వీధిదీపాలు,డ్రైనేజీలు సిసి రోడ్లు ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకురావాలని ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు.ఉప సర్పంచ్ జాదవ్ ప్రేమ్ సింగ్, పంచాయతీ సెక్రెటరీ విజయ్ కుమార్ వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

బైంసా లో ఎస్పీ డా.జి.జానకీ షర్మిల

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** బుధవారం జరగనున్న మున్సిపల్ ఎన్నికలను అత్యంత శాంతియుతమైన,స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో నిర్వహించేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మంగళవారం రోజు బైంసా సబ్ డివిజన్ పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి,ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత కల్పించాలని,ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన భరోసా కల్పించాలని,అదే సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆమె స్పష్టం చేశారు.అనంతరం బైంసా పట్టణంలో పోలీసు బలగాలతో కలిసి ఎస్పీ భారీ రూట్ మార్చ్‌ను నిర్వహించారు.పోలింగ్ కేంద్రాల పరిసరాలను,సున్నితమైన ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన ఎస్పీ,శాంతిభద్రతల పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని చాటిచెప్పారు.ఈ రూట్ మార్చ్ ద్వారా ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే వారికి గట్టి హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా,ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో బైంసా ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్ తో పాటు ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు,శివంగి మహిళా బృందం,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



**బైంసా :** బైంసా పట్టణంలో మున్సిపల్ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ బైంసా పట్టణంలో నిర్వహించిన రూట్ మార్చ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిసారాలు,సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లుపై అధికారులకు సూచనలు చేశారు.రూట్ మార్చ్ ద్వారా ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు,ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలింగించే ప్రయాత్నాలను సహించబోమని స్పష్టమైన సందేశం ఇచ్చారు.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఈ రూట్ మార్చ్ లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తోపాటు,బైంసా ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్,ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు,శివంగి మహిళా బృందం,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆడబిడ్డల పాలిట వరం కల్యాణలక్ష్మీ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఆడబిడ్డల పాలిట కళ్యాణలక్ష్మి పథకం వరం వంటిదని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మహ్మద్‌నగర్ మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 19 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మెన్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహం తల్లితండ్రులకు భారం కాకుండా ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డిపేట రవీంధర్‌రెడ్డి, మండల సర్పంచులు రమేష్‌యాదవ్, కుమ్మరి రాములు, గజ్జల జీవన్, అనిల్‌కుమార్, రఫి, కిరణ్, గొట్టం అనసూయ, కడావత్ మారోనిబాయి, నర్వ ఉపసర్పంచు చింతల దుర్గ నరేష్‌గుప్తా, తహసీల్దార్ లత, లబ్దిదారులు పాల్గొన్నారు.

## బాగ్‌బాన్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలోని భాగ్ బాన్ కమిటీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భాగ్ బాన్ కమిటీ అధ్యక్షునిగా అహ్మద్, కార్యదర్శిగా అహ్మద్‌బాబా, ఉపాధ్యక్షుడిగా ముఖిద్, క్యాషియర్ హన్నులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ బాగ్ బాన్ సంఘ సభ్యుల సంక్షేమం కొరకు అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. తమ ఎన్నిక పట్ల సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా నూతన కార్యవర్గ సభ్యులకు తమ అభినందనలు తెలియజేశారు. సభ్యులు గన్ను, బాబు, మహిబూబ్, హమీద్, శాదుల్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తాం

**ప్రజాపక్షం / కెరమెరి :** తమ పాలనలో పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఆయన మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్మికుల జీతాల కోసం తన మొదటి చెక్కుపై సంతకం చేసి నిధులు విడుదల చేశారు. పారిశుద్ధ్యం పనుల్లో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అందుకే తన మొదటి సంతకాన్ని వారి వేతనాల కోసం కేటాయించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి గణేష్, కారోబార్ గడ్డల వెంకన్న, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ రఓజు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, దుకాణాలు, కార్మాగారాలకు పోలింగ్ రోజున ఆయా సంస్థలలో పని చేసే ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి వీలుగా వేతనంతో కూడిన సెలవు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు.

# నిర్మల్ మున్సిపల్ ఎన్నికలకు పోలీస్ కవచం..

## 1000 మందితో భారీ బందోబస్తు, డేగకన్నుతో నిఘా..






**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ సర్వం సిద్ధం చేసింది.బుధవారం రోజు జరగనున్న పోలింగ్‌ను అత్యంత పారదర్శకంగా,శాంతియుత వాతావవరణంలో నిర్వహించేందుకు సుమారు 1000 మంది పోలీస్ అధికారులు,సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిల ప్రకటించారు.మంగళవారం ఆమె భైంసా,నిర్మల్ పట్టణాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందితో సమావేశమై,వారికి విధి నిర్వహణపై కీలక దిశానిర్దేశం చేశారు.అతి సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక ఫోకస్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో ఉన్న 80 వార్డులకు గాను మొత్తం 244 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.వీటిలో 48 కేంద్రాలను సమస్యాత్మ కమైనవిగా,37 కేంద్రాలను అతి సమస్యత్మక లొకేషన్లుగా పోలీస్ శాఖ గుర్తించింది ఈ ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడంతో పాటు ,సీసీ కెమెరాల ద్వారా ప్రతి కదలికను నిశితంగా గమనించనున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండాక్విక్ రెస్పాన్స్ టీమ్స్ (క్యూఆర్టి)మొబైల్ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం గస్తీ తిరుగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.టెక్నాలజీతో నిరంతర పర్యవేక్షణ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు పోలీస్ శాఖ సాంకేతికతను భారీగా వినియోగిస్తోంది.పోలింగ్ కేంద్రాలు,స్ట్రాంగ్ రూములు ,కౌంటింగ్ సెంటర్లు మాత్రమే కాకుండా ప్రధాన రహదారుల వెంబడి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించారు.24 గంటల పాటు పనిచేసే ఈ కంట్రోల్ రూమ్ ద్వారా అనుమానాస్పద కదిలికలపై నిఘా ఉంచి,క్షేత్రస్థాయిలోని బృందాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించినట్లు ఎస్పీ తెలిపారు.ప్రలోభాలకు తావులేదు.144 సెక్షన్ అమలు ఓటర్లను మద్యం,నగదుతో ప్రలోభపెట్టాలని చూసే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లాలో ఇప్పటికే 144 సెక్షన్ అమల్లో ఉందని,ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషిద్ధమని పేర్కొన్నారు.సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశామన్నారు.ఓటర్లు ఎవరికీ భయపడకుండా,తమ మనస్సాక్షి ప్రకారం స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని,నిబంధనలు ఉల్లంఘించే వారి సమాచారాన్ని వెంటనే పోలీసులకు చేరవేసి సహకరించాలని ఆమె కోరారు.

# అన్‌మాన్ కార్మికుల సమస్యలపై సిఎండికి విన్నపం

## సానుకూలంగా స్పందించిన వరుణ్‌రెడ్డి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** తెలంగాణ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అన్‌మాన్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్మిక ప్రతినిధుల బృందం విద్యుత్ శాఖ సీఎండీ వరుణ్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించింది.ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయనకు వివరించి వినతిపత్రం సమర్పించారు.ప్రధానంగా కార్మికుల ఉపాధి భద్రత,పెండింగ్‌లో ఉన్న వేతానాల చెల్లింపు,విధి నిర్వహణలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలు,సేవా నిబంధనల వంటి కీలక అంశాలను ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.కార్మికుల విన్నపాలపై సీఎండీ వరుణ్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.క్షేత్రస్థాయిలో కార్మికులు పడుతున్న ఇబ్బందులను సావధానంగా విన్న ఆయన,సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్మికుల సంక్షేమం,భద్రత విషయంలో రాజీ పడకుండా త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నుంచి అమ్రేష్,ఎండి సమీ,రాజేశ్వర్,ఆదిలాబాద్ జిల్లా నుంచి పాండు,గంగన్న తదితర కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# దీక్షా కళాశాలలో వీడ్కోలు సంబరాలు..విద్యార్థుల సందడి..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని దీక్షా జూనియర్ కళాశాల ప్రాంగణం విద్యార్థుల కోలాహలంతో,నృత్యాల సందడితో కళకళలాడింది.కళాశాలలో రెండేళ్ల విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్న ద్వితీయ సంవత్సర విద్యార్థులకు,ప్రథమ సంవత్సర విద్యార్థులు,యాజమాన్యం కలిసి నిర్వహించిన వీడ్కోలు వేడుకలు()అత్యంత వైభవంగా జరిగాయి.లక్ష్యసాధనే ధ్యేయం కావాలి..ప్రిన్సిపాల్ సిహెచ్.వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.వెంకట్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు కళాశాలలో గడిపిన రండేళ్ల కాలం వారి జీవితంలో అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు.ఇక్కడ నేర్చుకున్న క్రమశిక్షణ,సంస్కారం,విద్యా విలువలను పునాదిగా చేసుకుని,విద్యార్థులు తమ తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.ప్రతి విద్యార్థి సమాజంలో ఉన్నత స్థితికి చేరుకుని కళాశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన హితవు పలికారు.

### ఘనంగా సాగిన సాంస్కృతిక ప్రదర్శనలు..

వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ముఖ్యంగా సినీ గీతాలకు విద్యార్థులు వేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ద్వితీయ సంవత్సర విద్యార్థులు తమ జూనియర్లతో గడిపిన తీపి జ్ఞాపకాలను,అధ్యాపకుల ప్రోత్సాహాన్ని వేదికపై పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ఒకరికొకరు జ్ఞాపికలను అందజేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.విజయవంతం చేసిన యాజ




మాన్యం ఈ సంబరాల్లో దీక్షా కళాశాల డైరెక్టర్ ప్రమోదరావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వారి భవిష్యత్తు బాగుండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,అధ్యాపకేతర సిబ్బంది,భారీ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విందు వినోదాల అనంతరం విద్యార్థులంతా గ్రూపు ఫోటోలు దిగుతూ సందడి చేశారు.

# చాత్తదా శ్రీ వైష్ణవ భైంసా డివిజన్ సంఘమును ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం నగర్ గ్రామం లో నిర్మల్ జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ భైంసా డివిజన్ ను రెండవ సంవత్సరం సంఘ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వక్కుళాభరణం మధుసూదన్,నిర్మల్ జిల్లా డివిజన్ అధ్యక్షుడు దాస్యం కృష్ణస్వామి ఆధ్వర్యంలో భైంసా డివిజన్ అధ్యక్షుడిగా పేరంబుదూర్ రామానుజ స్వామిని,అలాగే భైంసా డివిజన్ ఉపాధ్యక్షుడిగా పేరంబుదూర్ నరసింహస్వామిని,జనరల్ సెక్రెటరీగా వక్కులాభరణం వేణుగోపాల్‌ని నియమించడం జరిగింది.2026 ,చాత్తాద శ్రీవైష్ణవ సంఘ క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వకుళాభరణం మధుసూదన్,దాస్యం కృష్ణస్వామి,మాట్లాడుతూ ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు.చత్తాదా శ్రీవైష్ణవ సంఘ సభ్యులు రామానుజ స్వామి నరసింహ స్వామి వేణుగోపాల్,లక్ష్మీ ,గీత లోకేశ్వర మండల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సిఎం పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలి

**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాలకు విద్యార్థిని జి.మధుప్రియ సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రం లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 యోగ విభాగంలో రెండవ స్థానానికి ఎంపికై రాష్ట్ర స్థాయి సి.ఎం కప్ కు ఎంపిక కావడం జరిగింది.పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ కరెస్పాండట్ రాజేందర్, యో గ ఉపాధ్యాయుడు ఉప్పు రవీందర్ విద్యార్థిని అభినందనలు తెల్పి జ్ఞాపికను అం దజేశారు.రానున్న రాష్ట్రస్థాయి పోటీల్లో సై తం ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

# మున్సిపోల్‌కు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/రామాయంపేట:** న్సిపల్ ఎన్నికల కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. మంగళవారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగనుంది. పట్టణంలో 12 వార్డులకు గాను 24 పోలింగ్ కేంద్రాలు, 150 మంది పోలింగ్ సిబ్బంది, 4జోన్లకు నలుగురు రూట్ అధికారులు, నలుగురు ప్రిసైడింగ్ అధికారులు,1డిఎస్‌పి, 2 సిఐలు, 5 ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రజలకు చేరాలి : సర్పంచ్



**ప్రజాపక్షం/ముధోల్ :** ఆయా ప్రభుత్వ శాఖల నుండి ప్రజలకు అందాల్సిన ప్రతి పథకం అధికారులు తెలియజేసి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ముధోల్ మేజర్ గ్రామ సర్పంచ్ షబానా బేగం ఎజాజోద్దీన్ సూచించారు.మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన మొట్ట మొదటి గ్రామ సభను నిర్వహించడం జరిగింది.గ్రామం అభివృద్ధి కావాలంటే అధికారులు,ప్రజాప్రతినిధులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.తమ ఐదు సంవత్సర పాలన కాలంలో ఎలాంటి అవకతవకలకు లేకుండా ప్రతి పనిని బాధ్యతగా తమ నిర్వర్తిస్తూ ముందు సాగాలని పాలకవర్గాన్ని ఆదేశించారు.ప్రతి వార్డు సభ్యులు ఎప్పటికప్పుడు తమ ప్రజల సమస్యలను తెలుపుకుంటూ పరిష్కారానికి మార్గం చూపాలని వెల్లడించారు.ప్రజాప్రతినిధులతో సహా అధికారులు సైతం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అందుబాటులో ఉండాలన్నారు.అధికరులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.అధికారులు,పాలకవర్గంతో సహా ప్రజలు సైతం తమ వంతు బాధ్యతగా అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవకుమార్,వ్యవసాయ శాఖ అధికారి రచన,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి సందేశ్,మిషన్ భగీరథ ఏఈ హరిచందన,ఉప సర్పంచ్ లావణ్య సాయి,వార్డు సభ్యులు,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి ప్రధాన రోడ్డు ధ్వంసం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలం బీర్నంది గ్రామంలోని ప్రధాన రోడ్డు పై మిషన్ భగీరథ(గ్రిడ్) మెయిన్ పైప్ లైన్ పగిలిపోయింది.దీంతో ప్రధాన రోడ్డు మొత్తం నీళ్లు వ్యాపించి రోడ్డు పైన నీళ్లు నిలిచాయి.అంతే కాకుండా ప్రధాన రోడ్డుపై మెయిన్ పైప్ లైన్ పగలడంతో రంగపేట,ఎర్వచింతల్,కోలాంగూడ పంచాయతీల రక్షిత మంచినీటి ట్యాంకులకు కావాల్సిన నీటి సరఫరా ఆగిపోయింది.పైప్ లైన్ పగిలి నాలుగు రోజులపైనే అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని,ఇళ్ల ముందు నీటి మడుగులతో ఇబ్బందులకు గురవుతున్నామని స్థానిక నివాసులు వాపోతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి పైప్ లైన్ కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.ఇప్పటికే బీర్నంది.రంగపేట,ఎర్వచింతల్,కోలాంగూడ గ్రామాల పంచాయతీలకు మిషన్ భగీరథ నీరు అరకొరగా వస్తుండగా,పైప్ లైన్ లీకేజీలు,పగుళ్ళతో ఆ నీళ్లు సైతం ఆగిపోయాయి.

# బోరెగాం గ్రామ సమీపంలో రోడ్డుపై సంచరిస్తున్న రక్తపింజర

**ప్రజాపక్షం/ముధోల్ :** మండలంలోని బోరెగాం గ్రామ పల్లె ప్రకృతి వనం సమీపంలో ప్రధాన రహదారిపై రాత్రి 7 గంటల సమయంలో సంచరిస్తోంది.రాత్రి పూట రోడ్డుపై ప్రయాణించే రోడ్డుపై గమనిస్తూ ప్రయాణించాలని పలువురు సూచిస్తున్నారు.విషపూరితమైన ఇలాంటి పాములతో ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు.రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు సోమవారం ఈ దృశ్యాన్ని చిత్రీకరించారు.ఏది ఏమైనా రాత్రి సమయాల్లో ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ఉండాలంటున్నారు.

# పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/భీమ్‌గల్ : మున్సిపల్ సాధారణ 2వ విడతలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సాయిచైతన్య ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో మంగళవారం భీమ్‌గల్ చేరుకుని స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ కేంద్రంతో పాటు పోలింగ్ బూత్‌లను సీపీ పరిశీలించారు. 11న జరగనున్న భీమ్‌గల్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణసందర్భంగా సీపీ సాయిచైతన్య భీమ్‌గల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. సీపీ మాట్లాడుతూ ఎన్నికలు ముగిసిన తర్వాత భీమ్‌గల్ మున్సిపాలిటీ ప్రాంతంలోని వివిధ పోలింగ్ బూత్‌ల నుంచి వచ్చే బ్యాలెట్ బాక్స్‌లను భద్రపర్చే స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లుచేయాలని సూచించారు. కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనిఆదేశాలు జారీ చేశారు. అనంతరంపోలింగ్ బూత్‌లను పర్యవేక్షించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ప్రజలు ఎవరు కూడా గుమిగూడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, సీటీసీ ఏసీపీ రాజశేఖర్, మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, సిఐ సత్యనారాయణగౌడ్, ఎస్సై తిరుపతి, ఎస్సైలు అనిల్, రాము, రాజశేఖర్, ఎంపీడీఓ సంతోష్‌కుమార్, తహసీల్దార్ మహ్మద్ షబ్బీర్, పరిశీలకులు ఉన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదంతో భారత్ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి

ప్రజాపక్షం/మోర్తాడ్: దేశ ద్రోహ రైతు వ్యతిరేక అమెరికా భారత వాణిజ్య ఒప్పందం నుంచి వైదొలగాలని కోరుతూ మంగళవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ఏఐయూకేజీఎస్, ఏఐపీకేఎంఎస్, టియుసిఐ నాయకులు ఎస్ సురేష్, జి.కిషన్, సత్యక్కలు మంగళవారం నిర్వహించిన సమావేశంలో డిమాండ్ చేశారు. మోర్తాడ్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అమెరికా ఒత్తిడికి లొంగిపోయి భారతదేశం రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేలా లోపాయి కారి ఒప్పందం నుంచి తక్షణమే వైదోలగాలని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందం వలన దేశ రైతాంగ ఉత్పత్తులు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతారన్నారు. నేడు రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఈ ఒప్పందం వల్లన దేశం మొత్తం దేశ వ్యవసాయమే సంక్షోభంలో కూరుకుపోతుందన్నారు. దేశంలో ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతుందని, తిండి గింజల కోసం అమెరికా మీద ఆధార పడాల్సిన దౌర్భాగ్యస్థితి ఏర్పడుతుందని విమర్శించారు. ఈ ఒప్పందం వల్ల పాడి రైతులతో సహా మొత్తం రైతాంగమే తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం నుంచి వైదొలగాలని, ఒకే దేశం ఒకే విధానం పేరుతో కేంద్రం తెచ్చే చట్టాలు విద్యుత్ చట్టం నూతన చట్టం వి త్తన చట్టాలు రైతాంగాన్ని తీవ్రంగా నష్ట పరిచేదని, వీ టిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న రేంద్ర




మోడీ కేంద్ర ప్రభుత్వ రైతు కి వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 21 నుంచి మార్చి 8వ తేది వరకు గ్రామ గ్రామాన నిరసన చేయాలని పిలుపునిచ్చారు.

# పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు బుధవారం జరగనున్న నేపథ్యంలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించాలని పెద్దపల్లి డిసిపి బి.రామ్‌రెడ్డి అన్నారు. మంగళవారం గోదావరిఖని రెడ్డిభవన్‌లో ఎన్నికల విధులకు హాజరైన అధికారులు, సిబ్బందికి డిసిపి పలు సూచనలు చేశారు. ప్రతిఒక్కరూ ఎన్నికల కమిషన్‌కు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల ప్రారంభం నుంచి బ్యాలెట్ బాక్స్‌లు స్ట్రాంగ్‌రూమ్స్‌కు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహనతో పకడ్బంధీగా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజున కేంద్రాల వద్ద పాటించాల్సిన నియమాలను వివరించారు. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపలకు ఏవరిని రానివ్వకూడదని, సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్, ఇతర వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీలు చేపట్టాలన్నారు. ఎదైనా సమస్య వస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా సంబంధిత మొబైల్ రూట్ టీమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఎసీపీ ఎం.రమేష్, ఏఆర్ ఎసీపీ ప్రతాప్, రామగుండం సిఐ ప్రవీణ్‌కుమార్, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్‌రావు, లింగమూర్తి, గోదావరిఖని వనౌటన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రావు, ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాపునగర్ అభివృద్ధికి ఐకేర్ ఫౌండేషన్ చేయూత

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎంఓయూ




ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని బాపు నగర్ గ్రామం అభివృద్ధి పథంలో మరో కీలక అడుగు వేసింది. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో బాపు నగర్ గ్రామ పంచాయతీ, ఐకేర్ ఫౌండేషన్ తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఐకేర్ ఫౌండేషన్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా మంగళవారం ప్రకటించారు. గ్రామ సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించడంలో భాగంగా ఈ ఒప్పందం ప్రకారం, గ్రామంలోని పలు కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఐ కేర్ ఫౌండేషన్ తెలంగాణ ఫౌండర్ ఉడుతల నరేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు గ్రామంలో నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. మెరుగైన వైద్య సదుపాయాలు, స్వచ్ఛ భారత్ స్పూర్తితో పరిశుభ్రమైన గ్రామంగా రూపు దిద్దుతుందని అన్నారు. మహిళల ఆర్థిక ఎదుగుదలకు అవసరమైన శిక్షణ, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టడం, మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఐకేర్ ఫౌండేషన్ తెలంగాణ గ్రామాభివృద్ధికి అవసరమైన సాంకేతిక సహకారం, నిపుణుల మార్గనిర్దేశం, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనుందని, మరోవైపు గ్రామ పంచాయతీ అమలులో పూర్తి సహకారం అందిస్తూ, ప్రజల బాగస్వామ్యాన్ని సైతం కోరుతుందన్నారు. బాపు నగర్ సంక్షేమం, స్థిరమైన అభివృద్ధే మా లక్ష్యమని ఈ భాగస్వామ్యం గ్రామ రూపు రేఖలను మార్చి జిల్లాలోనే ఒక మోడల్ విలేజ్‌గా నిలుపుతుందని నమ్ముతున్నామన్నారు.

# చందూర్ మైనారిటీ గురుకులంలో అడ్మిషన్లు

## ఇంటింటా అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా చందూర్ లో గల తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల బాలుర 3లో 202627 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు పాఠశాల పిజిటి ఉర్దూ ఉపాధ్యాయుడు జలీల్ బేగ్ ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, నెహ్రూ నగర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి గురుకులాల్లో లభించే ఉచిత సౌకర్యాల గురించి వివరించారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి అన్ని వర్గాల వారికి 6,7,8వ తరగతుల్లో కేవలం మైనార్టీ వర్గాల వారికి, ఇంటర్మీడియట్ ( ప్రథమ సంవత్సరం) సీఈసి, హెచ్ఇసి గ్రూపులలో అన్ని వర్గాల వారికి అవకాశం ఉందని ప్రవేశాలు కల్పించబడుతాయని తెలిపారు. ఈ ప్రవేశాలకు ఎలాంటి ప్రవేశ పరీక్ష గాని, ఫీజు గాని లేదని, ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వం తర పున అన్ని వసతులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని పేర్కొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా సాయంత్రం వేళల్లో అరబిక్ తరగతుల నిర్వహణ జరుగుతుందని అన్నారు. సాయంత్రం వేళ్లలో అరబిక్ తరగతుల నిర్వహణ జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే గురుకులాల లక్ష్యమని, అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసు,కోవాలని జలీల్ బేగ్ తెలిపారు. ప్రస్తుతం 4,5,6,7,8,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. మరిన్ని వివరాలకు జలీల్ బేగ్ 994940582, టి గంగాధర్‌లను సంప్రదించాలని కోరారు.

# రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభం తొలగింపు



ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని 6వ వార్డులో రోడ్డుపై అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంబం మంగళవారం తొలగించి మరో చోటికి మార్చినట్లు సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ తెలిపారు. ఈ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ స్తంభం రోడ్డుపై ఉన్నందుకు ఏప్రజాప్రతినిధులు పట్టించుకున్న దాఖలు లేవని దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆరోపించారు. ప్రజలు నూతనంగా ఎన్నుకున్న సర్పంచ్ వార్డు సభ్యుడు లోలం సురేష్‌కు సమస్యను విన్నవించి పరిష్కరించాలని కోరగా విద్యుత్ అధికారి ఎఈ అన్నయ్యలు సమస్య పరిష్కరించినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్, కార్యదర్శి గంగాజమున, లైన్‌మెన్ అప్సర్, కాలనీవాసులు చిలుకన్న, భూమయ్య, భాజన్న పాల్గొన్నారు.

# జాన్కంపేట్ రైతు వేదికలో చోరీ

## టీవీని వదిలేసి... వైర్లు ఎత్తుకెళ్లిన దొంగలు



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో ఉన్న రైతు వేదికలో మంగళవారం తెల్లవారు జామున దొంగతనం జరిగింది. ఊరికి దూరంగా, నిర్జన ప్రదేశంలో ఉండటాన్ని ఆసరాగా చేసుకున్న దుండగులు ఈ చోరీకి పాల్పడ్డారు. మంగళవారం ఉదయం విధుల్లో భాగంగా రైతు వేదికకు చేరుకున్న వ్యవసాయ విస్తీర్ణ అధికారికి, భవనం తలుపులు బద్దలు కొట్టి ఉండటం కన్పించింది. వెంటనే స్పందించిన ఆయన పోలీసులకు, మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్‌కు సమాచారం అందించారు. సాధారణంగా దొంగలు ఖరీదైన వస్తువుల కోసం వెతుకుతారు. కానీ, ఈ చోరీలో దొంగలు వింతగా వ్యవహరించారు. రైతు వేదికలో అత్యంత విలువైన ఎల్ఈడీ టీవీ, వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు ఉన్నప్పటికీ వాటిని దొంగలు ముట్టుకోలేదు. కేవలం భవనంలోని విద్యుత్ వైర్లను మాత్రమే కట్ చేసుకొని ఎత్తుకెళ్లారు. లోపల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు ఉన్నా.., కేవలం వైర్లు మాత్రమే చోరీకి గురయ్యారు. ఇది పక్కగా చిల్లర దొంగల పనిగానే కనిపిస్తుందని ఏవో తెలిపారు. రైతు వేదిక గ్రామానికి దూరంగా, నిర్మానుష్య ప్రాంతంలో ఉండటంతో దొంగలు సులభంగా తమ పని కానిచ్చేశారు. గతంలోనూ ఇలాంటి శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భవనాలపై దొంగలు కన్నేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమ్మె ఆలోచన విరమించుకోవాలి

ప్రజాపక్షం/గోదావరిఖని : కార్మిక సంఘాలు ఈనెల 12న దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెకు సంబంధించి ఏ అంశం కూడ సింగరేణి పరిధిలో లేదని, సమ్మె ఆలోచనను విరమించి విధులకు హాజరుకావాలని సింగరేణి కార్మికులను, పలు కార్మిక సంఘాల నాయకులను రామగుండం సింగరేణి ఆర్‌జి1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. మంగళవారం గోదావరిఖనిలోని జీఎం కార్యాలయంలో పలు కార్మిక సంఘాల నాయకులు, అన్ని విభాగాల ఉన్నతాధికారులతో జీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, కార్మికులు సమ్మెకు దూరంగా ఉండాలని, విధులకు హాజరై బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు సహకరించాలని కోరారు. ఒక రోజు సమ్మె చేయడం వల్ల సంస్థకు చేకూరే ఉత్పిత్తి నష్టం, కార్మికులు కోల్పోయే వేతనాల గురించి తెలిపారు.

